వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
TGTEL/25/A2649
తెలుగు దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, మార్చి 10, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ప్రపంచ విజేత టీమిండియాకు ప్రధాని మోదీ అభినందనలు

::: భారత జట్టుపై ప్రశంసల వర్షం కురిపించిన ప్రధాని మోదీ



ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టు చరిత్ర సృష్టించింది. ఇవాళ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించిన టీమిండియా.. కివీస్ జట్టుపై ఏకంగా 96 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించి కప్‌ను ముద్దాడింది. ఈ విజయంతో దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు సంబరాల్లో మునిగిపోయారు. భారత జట్టు సాధించిన ఈ అద్భుత విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. "ఛాంపియన్స్.. టీ20 వరల్డ్ కప్ గెలిచిన భారత జట్టుకు హృదయపూర్వక అభినందనలు" అంటూ ప్రధాని ప్రశంసించారు. ఈ గెలుపు జట్టు అద్భుతమైన నైపుణ్యాలు, దృఢ సంకల్పం, టీమ్ వర్క్‌కు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# మారుతున్న నేరాలకు తగ్గట్టుగా పోలీసింగ్



## సైబర్ నేరాలు, డ్రగ్స్ ముప్పును ఎదుర్కొనేలా వ్యవస్థ మారాలి

- ఆటోమోడ్‌లో పనిచేస్తే సమాజానికి ప్రమాదమని హెచ్చరిక
- పనితీరు ఆధారంగా పోలీస్ అధికారులకు పోస్టింగ్‌లు
- వచ్చే 25 ఏళ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

హైదరాబాద్: మారుతున్న కాలానికి అనుగుణంగా నేర స్వభావం కూడా వేగంగా మారుతోందని, సైబర్ నేరాలు, డ్రగ్స్ అక్రమ రవాణా వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీసింగ్ వ్యవస్థలో మార్పులు అవసరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు ముందుగా ఆశ్రయించేది పోలీసులనే అని, సమాజంలో పోలీసులు సంపాదించిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మరింత పెరిగిందన్నారు. సోమవారం తెలంగాణ పోలీస్ అకాడమీలో నిర్వహించిన 'తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్2026' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. పోలీసులు ఆటోమోడ్‌లో పనిచేయడం సమాజానికి ప్రమాదకరమని హెచ్చరించారు. మారుతున్న సాంకేతికత, నూతన నేర విధానాలకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతలు కీలకమని సీఎం పేర్కొన్నారు. శాంతిభద్రతలు బలంగా ఉన్న రాష్ట్రాల్లోనే పెట్టుబడులు, పరిశ్రమలు పెరుగుతాయని తెలిపారు. తెలంగాణలో మంచి శాంతిభద్రతల పరిస్థితుల వల్లే అనేక అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని అన్నారు. దేశం స్వాతంత్ర్య శతాబ్దోత్సవాల నాటికి తెలంగాణ సాంకేతికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. పోలీసు విధుల్లో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని, అయితే వాటిని త్వరగా పరిష్కరించేందుకు తొందరపడకుండా సమస్య మూలాన్ని అర్థం చేసుకోవాలని సీఎం సూచించారు. సమస్యను సరిగా అర్థం చేసుకుంటే సగం పరిష్కారం దొరికినట్టేనని చెప్పారు. కింది స్థాయి సిబ్బందికి కూడా సమస్యలను అర్థం చేసుకునే సమయం ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలీసు శాఖలో పనితీరు ఆధారంగా అధికారులను తాను ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరించుకున్నానని సీఎం వెల్లడించారు. అదే ఆధారంగా పోస్టింగ్‌లు ఇస్తున్నామని తెలిపారు. ఎలాంటి పైరవీలు లేకుండా గత రెండేళ్లలో దాదాపు 90 శాతం పోస్టింగ్‌లు పారదర్శకంగా ఇచ్చామని చెప్పారు. పోలీసింగ్‌లో అవసరమైన మార్పులు, కొత్త చట్టాలు వంటి అంశాలపై చర్చించేందుకు ప్రతి ఏడాది పోలీస్ ఆఫీసర్స్

(మిగతా 2వ పేజీలో)



# మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రం

- ఇరాన్‌లో కీలక ప్రాంతాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు
- లెబనాన్ దక్షిణ గ్రామాల్లో బాంబుల దాడులతో భయం
- ఇరాన్ నుంచి క్షిపణి ప్రయోగాలు.. టర్కీ అడ్డుకున్నట్లు ప్రకటన
- గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తే తీవ్ర చర్యలు: యూఏఈ



టెల్‌అవీవ్/దుబాయి: మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ భారీ ఎత్తున వైమానిక దాడులు

(మిగతా 2వ పేజీలో)



## రైతుబంధు నిలిపి 'రాహుల్ బంధు' తెచ్చారు: కేటీఆర్

- రైతులకు ఇవ్వాల్సిన డబ్బు ఎక్కడికి వెళ్తుందో చెప్పాలి
- ఎన్నికల హామీలు అమలు కాలేదని కాంగ్రెస్‌పై దాడి
- సిరిసిల్లలో మున్సిపల్ కౌన్సిలర్ల సన్మానంలో వ్యాఖ్యలు





## రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

- రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం, అభిషేక్ సింఘ్వీ
- ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి
- సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్

## యుద్ధం ఎఫెక్ట్.. గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం

- సిలిండర్ల కొరత భయంతో ముందస్తుగా బుక్ చేసుకుంటున్న వినియోగదారులు
- సగటున 55 రోజులకు బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుకింగ్
- ఇటీవల బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చిన కేంద్రం
- సిలిండర్ బుకింగ్ గడువును తాజాగా 25 రోజులకు పెంచిన కేంద్రం



## రామగుండం ప్రాజెక్టుకు పీపీఏ చేయాలి



- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి
- ఎన్టీపీసీ రెండో దశ విద్యుత్ ప్రాజెక్టుకు మద్దతు ఇవ్వాలని సూచన
- బొగ్గు సమీకరణకు సంస్థకు స్వేచ్ఛ కల్పించాలని విజ్ఞప్తి
- రాష్ట్ర విద్యుత్ అవసరాల దృష్ట్యా ముందడుగు వేయాలని లేఖ

హైదరాబాద్: రామగుండంలో ఎన్టీపీసీ రెండో దశలో నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి సూచించారు. ప్రాజెక్టు కోసం అవసరమైన బొగ్గు సమీకరణకు ఎన్టీపీసీకి తగిన స్వేచ్ఛ ఇవ్వాలని కూడా ఆయన కోరారు. ఈ మేరకు సోమవారం ముఖ్యమంత్రికి లేఖ రాశారు. రామగుండంలో ఎన్టీపీసీ ఏర్పాటు చేసిన మొదటి దశ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023లో దేశానికి అంకితం చేశారని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. రూ.12 వేల కోట్ల వ్యయంతో అల్ట్రా సూపర్ క్రిటికల్ సాంకేతికతతో నిర్మించిన రెండు యూనిట్లు (2ఐ800 మెగావాట్లు) ప్రస్తుతం పనిచేస్తున్నాయని తెలిపారు. ఇప్పుడా ప్రాజెక్టు రెండో దశలో భాగంగా మరో మూడు యూనిట్లు (3ఐ800 మెగావాట్లు) నిర్మించేందుకు ఎన్టీపీసీ చర్యలు చేపట్టిందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో 85 శాతం తెలంగాణకే సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఇటీవల గరిష్ఠ స్థాయికి చేరిందని, ఈ నెల 3న 18,139 మెగావాట్ల వినియోగం నమోదైందని తెలిపారు. భవిష్యత్తులో డిమాండ్ మరింత

(మిగతా 2వ పేజీలో)

## విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతే ప్రధానం: జైశంకర్

- ఇంధన భద్రతపై రాజీ ఉండదని కేంద్రం స్పష్టం
- ఉద్రిక్తతలకు ముగింపు పలకాలని ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికాకు పిలుపు
- సంక్షోభానికి చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని వ్యాఖ్య



న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అక్కడ నివసిస్తున్న భారతీయుల భద్రతకే కేంద్రం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. ప్రాంతీయ ఉద్రిక్తతలను

(మిగతా 2వ పేజీలో)



## ఢిల్లీ మద్యం కేసులో హైకోర్టు జోక్యం

- రౌజ్ అవెన్యూ కోర్టు వ్యాఖ్యలపై స్టే
- సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిందితులకు నోటీసులు
- మనీలాండరింగ్ కేసు విచారణ తాత్కాలికంగా వాయిదా
- వచ్చే వారానికి విచారణ వాయిదా వేసిన హైకోర్టు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధాన కేసులో సీబీఐ, దాని దర్యాప్తు అధికారిపై రౌజ్ అవెన్యూ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక స్టే విధించింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై తుది నిర్ణయం వచ్చే వరకు ఈ వ్యాఖ్యలను అమలు చేయరాదని స్పష్టం చేసింది. అలాగే ఈ అంశానికి సంబంధించి కొనసాగుతున్న మనీలాండరింగ్ కేసు విచారణను కూడా వాయిదా వేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని

(మిగతా 2వ పేజీలో)

# మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తీవ్రం



ప్రారంభించింది. టెహ్రాన్, ఇస్ఫహాన్ సహా ఇరాన్‌లోని మూడు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగుతున్నాయని ఇజ్రాయెల్ రక్షణ దళాలు వెల్లడించాయి. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్‌కు చెందిన కమాండ్ సెంటర్‌తో పాటు ఇస్ఫహాన్‌లోని బసిజ్ వలంటరీ ఫోర్స్‌కు సంబంధించిన కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. అయితే ఈ ఘటనలపై ఇరాన్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఇదే సమయంలో లెబనాన్‌లోని దక్షిణ ప్రాంతాల్లోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగించడంతో బీరుట్ నగర పరిసరాల్లో భారీగా పొగలు కమ్ముకున్నాయి. హెజ్బొల్లా ఆర్థిక వనరులను దెబ్బతీయాలనే లక్ష్యంతో ఈ దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. దాడులకు ముందు బీరుట్ దక్షిణ ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసింది. లెబనాన్‌లోని గ్రామాలపై వైట్ ఫాస్ఫరస్ బాంబులు వినియోగించినట్లు మానవ హక్కుల సంస్థలు ఆరోపించాయి. నివాస ప్రాంతాలపై ఇలాంటి ఆయుధాలు ఉపయోగించడం అంతర్జాతీయ నిబంధనలకు విరుద్ధమని విమర్శించాయి. మరోవైపు ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడులు జరిపినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఒక ఇజ్రాయెల్ పౌరుడు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటివరకు మృతుల సంఖ్య 11కు చేరినట్లు వెల్లడించారు. ఇరాన్‌కు చెందిన ఒక క్షిపణిని తమ వైమానిక రక్షణ వ్యవస్థ కూల్చివేసినట్లు టర్కీ ప్రకటించింది. ఖతార్ రాజధాని దోహాలోనూ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు స్థానిక మీడియా తెలిపింది. ఇరాన్ గల్ఫ్ దేశాలపై దాడులు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ హెచ్చరించింది. ప్రాంతంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన క్షిపణి దాడిలో ఒక భారతీయుడు గాయపడ్డాడు. క్షిపణి శకలాలు మెడపై తగలడంతో అతడిని టెల్ అవీవ్‌లోని ఆస్పత్రికి తరలించి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. భారత రాయబార కార్యాలయ అధికారులు ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఇక సౌదీ అరేబియాలో ఆర్మీ ప్రొజెక్టైల్ పడిపోయిన ఘటనలో భారతీయుడు మరణించినట్లు వచ్చిన వార్తలను అక్కడి భారత రాయబార కార్యాలయం ఖండించింది. అల్‌ఖర్జ్ ప్రాంతంలోని నివాస ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో ఎలాంటి భారతీయులు ప్రాణాలు కోల్పోలేదని స్పష్టం చేసింది.

# విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతే ప్రధానం: జైశంకర్

తగ్గించేందుకు ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా తక్షణం చర్చలకు ముందుకు రావాలని సూచించారు. దేశాల సార్వభౌమాధికారాలను గౌరవిస్తూ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని భారత్ అభిప్రాయపడిందన్నారు. సోమవారం పార్లమెంటు ఉభయ సభల్లో జైశంకర్ పశ్చిమాసియా పరిస్థితులపై ప్రకటన చేశారు. ఆ ప్రాంతంలో దాదాపు కోటి మంది భారతీయులు నివసిస్తున్నారని, వారి భద్రత కోసం ప్రభుత్వం నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తోందన్నారు. అవసరమైనప్పుడు తక్షణ చర్యలు తీసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇంధన భద్రత విషయంలో దేశ ప్రయోజనాలపై ఎలాంటి రాజీ ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని జైశంకర్ అన్నారు. గల్ఫ్ ప్రాంతం భారత ఇంధన అవసరాలకు కీలకమని, అక్కడి దేశాలతో ప్రతి ఏడాది సుమారు 200 బిలియన్ డాలర్ల వాణిజ్యం జరుగుతోందని గుర్తుచేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తోందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు అక్కడి ప్రాంతాల నుంచి 67 వేల మంది భారతీయ విద్యార్థులను సురక్షితంగా దేశానికి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. అక్కడి పరిస్థితులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా పలువురు దేశాధినేతలతో ఇప్పటికే మాట్లాడినట్లు చెప్పారు. ఇరాన్‌కు చెందిన కొన్ని నౌకలు భారత్‌లో ఆశ్రయం కోరిన విషయాన్ని కూడా జైశంకర్ ప్రస్తావించారు. మానవతా దృక్పథంతో మూడు నౌకలకు భారత్ అనుమతి ఇచ్చిందన్నారు. వాటిలో ఐఆర్ఐఎస్ లావన్ నౌక కోచి తీరంలో లంగరు వేసినట్లు వివరించారు. మరో నౌకను అమెరికా దళాలు శ్రీలంక సమీపంలో ముంచివేయగా, మూడో నౌక శ్రీలంకలోని ట్రింకోమలీ నౌకాశ్రయంలో నిలిచినట్లు తెలిపారు. ఇక జైశంకర్ ప్రకటనకు ముందు పశ్చిమాసియా సంక్షోభంపై పూర్తి స్థాయి చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఈ అంశంపై స్వల్పకాలిక చర్చకు నోటీసు ఇచ్చారు. యుద్ధ పరిస్థితుల ప్రభావం దేశ ఇంధన భద్రతతో పాటు ఆర్థిక వ్యవస్థపై పడే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే జైశంకర్ ప్రకటన అనంతరం విపక్ష సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. మంత్రి ప్రకటన చేస్తుండగానే సభను విడిచిపోవడాన్ని సభా నాయకుడు జె.పి.నడ్డా తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్ సహా విపక్షాలు సభలో గందరగోళం సృష్టిస్తున్నాయని విమర్శించారు.

# ఢిల్లీ మద్యం కేసులో హైకోర్టు జోక్యం



ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సహా మొత్తం 23 మంది నిందితులకు నోటీసులు జారీ చేశారు. కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 27న రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయాధికారి జితేందర్ సింగ్ ఇచ్చిన తీర్పులో కేజ్రీవాల్, సిసోడియా, కవిత తదితరులను ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు నుంచి డిశ్చార్జి చేశారు. 598 పేజీల తీర్పులో సీబీఐ దర్యాప్తుపై తీవ్ర విమర్శలు చేశారు. దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని, ప్రాథమిక సాక్ష్యాలను కూడా సమర్పించలేకపోయిందని వ్యాఖ్యానించారు. అంతేకాదు, కేసును ఈ విధంగా రూపొందించిన దర్యాప్తు అధికారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఐ హైకోర్టును ఆశ్రయించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. నిందితుల డిశ్చార్జిపై తక్షణం స్టే కోరడం లేదని, అయితే ఆ తీర్పు ప్రభావం ఈడీ దర్యాప్తు చేస్తున్న మనీలాండరింగ్ కేసుపై పడకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ కేసులో దర్యాప్తు శాస్త్రీయంగా జరిగిందని, కుట్రకు సంబంధించిన అనేక అంశాలను సాక్ష్యాలతో నిర్ధారించామని తెలిపారు. సీఆర్‌పీసీ 164 సెక్షన్ కింద సాక్షులు ఇచ్చిన ప్రకటనలు, ఫోరెన్సిక్ ఆధారాలు, ఈమెయిల్స్, వాట్సాప్ సందేశాలు వంటి కీలక సమాచారాన్ని సేకరించినట్లు వివరించారు. మొత్తం 164 మంది సాక్షులను పరిశీలించామని చెప్పారు. కేసులో లంచాలుగా చెల్లించిన రూ.100 కోట్లలో రూ.44.5 కోట్లు హవాలా మార్గంలో గోవాకు తరలించారని, గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌కు ఎన్నికల నిధులుగా ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలిందని వివరించారు. అయితే కీలక సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకోకుండా కింది కోర్టు తీర్పు ఇచ్చిందని సీబీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది.కేసులో కీలకమైన ఫోన్లు ధ్వంసం చేయడం, రహస్య సమావేశాలు నిర్వహించడం వంటి అంశాలు కూడా దర్యాప్తులో వెలుగులోకి వచ్చాయని సీబీఐ తెలిపింది. అయితే వీటిని ట్రయల్ కోర్టు సరైన విధంగా పరిశీలించలేదని ఆరోపించింది. ఇదే విషయాన్ని సీబీఐ తన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌లో కూడా ప్రస్తావించింది. ట్రయల్ కోర్టు తీర్పు తప్పులతడకలతో నిండి ఉందని, సమగ్రంగా పరిశీలించకుండా నిందితులను డిశ్చార్జి చేసిందని పేర్కొంది. మొత్తం కుట్రను సరిగా అర్థం చేసుకోకపోవడం వల్లే అలాంటి నిర్ణయం తీసుకున్నట్లు సీబీఐ వాదించింది.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్లమెంటులో కీలక ప్రసంగం

## పర్యావరణం అభివృద్ధికి అడ్డుకాదుడ మార్గదర్శి కావాలి




న్యూఢిల్లీ, మార్చి 09 (వాయిస్ టుడే న్యూస్): దేశం “వికసిత భారత్ 2047” లక్ష్యంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో పర్యావరణ శాఖ పాత్ర కేవలం అనుమతులు ఇచ్చే కార్యాలయం మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి దిశానిర్దేశం చేసే దిక్సూచిలా ఉండాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. పర్యావరణం, అటవీ పరిరక్షణ అంశాలపై రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వేదికలపై భారత్ చూపిస్తున్న నాయకత్వాన్ని అభినందిస్తూ, ముఖ్యంగా అంతర్జాతీయ సౌర కూటమి మరియు ప్రపంచ జీవ ఇంధన కూటమి వంటి కార్యక్రమాలలో భారత్ ముందంజలో ఉందని పేర్కొన్నారు.

### తెలంగాణ అభివృద్ధి పర్యావరణ సమతుల్యతకు ఉదాహరణ

దేశానికి బొగ్గు, విద్యుత్తు అందిస్తూ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని ఎంపీ రవిచంద్ర తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి సాధించడం ఎలా అన్నదానికి తెలంగాణ ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న సింగరేణి బొగ్గు గనుల సంస్థ సుస్థిర గనుల తవ్వకాలకు చారిత్రాత్మక కేంద్రంగా ఉందని చెప్పారు. పర్యావరణ అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పరివేష్ 2.0 పోర్టల్‌ను మరింత సులభతరం చేయాలని ఆయన కోరారు. గనుల తవ్వకాలు పూర్తయ్యాక ఆ భూములను తిరిగి అడవులుగా మార్చే గనుల మూసివేత ప్రణాళికలు అమలులో సాంకేతిక సహాయం అందించే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని సూచించారు.

### మిషన్ లైఫ్ ప్రయోజనాలు గిరిజన ప్రాంతాలకు చేరాలి

పర్యావరణానికి అనుకూల జీవన విధానాలను ప్రోత్సహించే మిషన్ లైఫ్ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. దీని ప్రయోజనాలు గిరిజన ప్రాంతాలకు కూడా చేరేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ప్రకృతికి అనుకూలమైన ఉత్పత్తులు, సుస్థిర ఇంధనాలపై పరిశోధన చేసే సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలని సూచించారు. దీని వల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు.

### ‘తెలంగాణకు హరితహారం’ దేశానికి ఆదర్శం

ఈ సందర్భంగా తెలంగాణలో అమలు చేసిన తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, దీని వల్ల రాష్ట్రంలో అడవుల విస్తీర్ణం సుమారు 7 శాతం పెరిగిందని తెలిపారు. ఇది దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు.

అటవీ అభివృద్ధికి సంబంధించిన పరిహార అటవీకరణ నిధుల నిర్వహణ మరియు ప్రణాళిక ప్రాధికార సంస్థ నిధులను రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా సకాలంలో విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

### రైతులకు నష్టం వన్యప్రాణుల సమస్య

కొత్తగూడెం, మణుగూరు వంటి అటవీ ప్రాంతాల్లో క్రూర మృగాలు మరియు కోతుల వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. పంటలను రక్షించడానికి సౌర విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయాలని, నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో కోతులు గ్రామాల్లోకి చొరబడి పంటలను నాశనం చేయడంతో పాటు ప్రజలపై దాడులు చేస్తున్నాయని చెప్పారు. దీనిని కేవలం రాష్ట్ర సమస్యగా కాకుండా లి“వన్యప్రాణులు మానవ ఘర్షణ”లిగా కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. కోతుల పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కూడా కోరారు.

### అభివృద్ధి పర్యావరణం కలిసి నడవాలి

పర్యావరణం అభివృద్ధికి అడ్డంకి కాకూడదని, అది అభివృద్ధికి మార్గదర్శిగా ఉండాలని ఎంపీ రవిచంద్ర అన్నారు. కొత్తగూడెంలో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం, రైల్వే విభాగం వంటి ప్రాజెక్టులను పర్యావరణాన్ని కాపాడుకుంటూనే వేగంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. “అడవులను కాపాడుకుందాం‌డ అందులో నివసించే ప్రజలను గౌరవిద్దాం” అని కేంద్ర ప్రభుత్వానికి ఆయన సూచించారు. పర్యావరణాన్ని కాపాడటం మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను రక్షించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.

# మారుతున్న నేరాలకు తగ్గట్టుగా పోలీసింగ్

రిట్రీట్ నిర్వహించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాలు, నార్కోటిక్స్ సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఐపీఎస్ అధికారులు పోస్టింగ్‌లు లేకుండా చీఫ్ ఆఫీసులో ఉండే పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. అయితే గత రెండేళ్లలో ప్రతి అధికారికి పోస్టింగ్ కల్పించారని, ఇందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రామగుండం ప్రాజెక్టుకు పీపీఏ చేయాలి

పెరగనున్న నేపథ్యంలో రాష్ట్రం కొత్త విద్యుత్ వనరులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ఇచ్చిన ప్రెజెంటేషన్‌లో కూడా గ్రిడ్ స్థిరత్వం కోసం రాష్ట్రంలో 5,000 నుంచి 6,000 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి పెంచాల్సిన అవసరం ఉందని ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ లక్ష మెగావాట్లకు చేరవచ్చని కూడా వివరించారు. అత్యాధునిక సాంకేతికతతో తక్కువ ఖర్చులో విద్యుత్ ఉత్పత్తి చేయడంలో ఎన్టీపీసీకి విశేష అనుభవం ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. రామగుండం రెండో దశ ప్రాజెక్టుకు అవసరమైన బొగ్గు సమీకరణకు సంస్థకు స్వేచ్ఛ ఇస్తే తక్కువ ధరకే నాణ్యమైన విద్యుత్ అందించగలదని పేర్కొన్నారు. అందువల్ల ఈ ప్రాజెక్టుకు పీపీఏ చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని, రామగుండం థర్మల్ ప్రాజెక్టుకు సహకరించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు.

# రాజ్యసభ సభ్యులుగా వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ ఏకగ్రీవం

**రాజ్యసభ సభ్యులుగా తెలంగాణ నుంచి ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీ**

**ఇద్దరికీ ధృవపత్రాలు అందించిన రిటర్నింగ్ అధికారి**

**సమస్యలను పరిష్కరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తామన్న వేం నరేందర్ రెడ్డి**

తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇద్దరికీ రిటర్నింగ్ అధికారి ధృవపత్రాలను అందించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపించి వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తానని అన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్.. గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం

**సిలిండర్ల కొరత భయంతో ముందస్తుగా బుక్ చేసుకుంటున్న వినియోగదారులు**

**సగటున 55 రోజులకు బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుకింగ్**

**ఇటీవల బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చిన కేంద్రం**

**సిలిండర్ బుకింగ్ గడువును తాజాగా 25 రోజులకు పెంచిన కేంద్రం**



ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో చమురు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ ను నివారించడానికి, సిలిండర్లను న్యాయబద్ధంగా అందించడానికి భారత ప్రభుత్వం ఎల్పీజీ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుండి 25 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో సిలిండర్ల కొరత ఏర్పడుతుందనే భయంతో చాలామంది ముందస్తుగా బుకింగ్ చేసుకుంటున్నారు. గతంలో సగటున 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుక్ చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో ప్రభుత్వం బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చారు. తాజాగా దీనిని 25 రోజులకు పెంచారు. కమర్షియల్ వినియోగదారుల కంటే గృహ వినియోగదారులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని గ్యాస్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ.60 పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 పెంచింది. కాగా, ఎల్పీజీ విక్రయానికి అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే వంటి దేశాలు ముందుకు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని, దేశంలో ప్రస్తుతం సరిపడా ఇంధనం నిల్వలు ఉన్నాయని తెలిపింది.

# రైతుబంధు నిలిపి ‘రాహుల్ బంధు’ తెచ్చారు: కేటీఆర్

సిరిసిల్ల: రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని నిలిపివేసి కొత్తగా ‘రాహుల్ బంధు’ పథకం అమలు చేస్తున్నట్టుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రైతులకు అందాల్సిన సాయం నిలిపివేసి, సంవత్సరానికి వెయ్యి కోట్ల రూపాయలు కాంగ్రెస్ నాయకత్వానికి పంపుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సోమవారం సిరిసిల్లలో మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లను సన్మానించిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నాట్లు వేసే సమయానికి రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ అయ్యేదని గుర్తు చేశారు. ప్రస్తుతం మాత్రం రైతులకు ఆ సాయం అందడం లేదని విమర్శించారు. ఇప్పటివరకు రైతుబంధు ఎవరికైనా వచ్చిందా అని సభలో ఉన్నవారిని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. రైతులకు పంటకు బోనస్ ఇస్తామని చెప్పినా ఇప్పటివరకు ఆ వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. అలాగే ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మీ కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ కూడా అమలు కాలేదన్నారు. మహిళలకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్లు కూల్చివేసిన ఘటనను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగుల ఇళ్లను కూల్చివేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కేటీఆర్ సూచించారు. రైతులు, పేదల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగళం - మనగళం
మంగళవారం, మార్చి 10, 2026



# PVYS ఆధ్వర్యంలో POLYCET మోడల్ గ్రాండ్ టెస్ట్2026 విజయవంతం

**- 200 మంది విద్యార్థుల పాల్గొనిక పరీక్షలకు సన్నద్ధం కావడానికి ఉపయోగకరం: రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్**

హైదరాబాద్, మార్చి 9: వాయిస్ టుడే : పదో తరగతి విద్యార్థులు రాబోయే ాూ౯జజు2026 పరీక్షలకు మెరుగైన సన్నద్ధత సాధించేందుకు పటేల్ విద్యార్థి యువజన సంఘం (ాామా) తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన ాూ౯జజు మోడల్ గ్రాండ్ టెస్ట్2026 విజయవంతంగా నిర్వహించబడిందని రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు.సృష్టి ఇన్స్టిట్యూట్ మద్దతుతో నిర్వహించిన ఈ మెగా మోడల్ పరీక్షకు సుమారు 200 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను పరీక్షించుకున్నారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు అసలు ాూ౯జజు పరీక్ష విధానాన్ని అనుభవిస్తూ తమ సిద్ధతను అంచనా వేసుకునే అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు.రాబోయే ాూ౯జజు పరీక్షలకు విద్యార్థులు మరింత ధైర్యంగా సిద్ధం కావడానికి ఈ మోడల్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పరీక్షను క్రమబద్ధంగా నిర్వహించడంలో నిర్వాహక కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాబోయే ాూ౯జజు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ాామా రాష్ట్ర నాయకులు రాకేష్ పటేల్, తిరుపతి పటేల్, ఆశిష్ కుమార్, విఘ్నేష్, ఉదయ్ పటేల్, సంఘం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిర్మల్ ప్రత్యేక వైద్య శిబిరం ప్రారంభించిన కౌన్సిలర్స్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 09నిర్మల్ పట్టణంలోని బశీగల్ పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా పి ఎస్ సి పరిధిలోని రోగులు వైద్య శిబిరానికి హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ లు పలు ఆరోగ్య నియమాలను రోగులకు వివరించారు..6గురు స్పెషలిస్టుల తో వైద్య శిబిరం నిర్వహించారు... ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కౌన్సిలర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. జిల్లా వైద్యాధికారి రాజేందర్, వైద్యులు మనీషా,మనసా, స్వామి, రవీనా, అభిలాష్, అరవింద్ మౌనిక, కౌన్సిలర్లు పేశీడం శ్రీనివాస్, నరేష్, చైతన్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంశీ,, ఆసుపత్రి సిబ్బంది తదితరులున్నారు.




# టాలెంట్ ఉన్న విద్యార్థులకు చేయూత అందిస్తాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 09 : నిర్మల్ జిల్లా సోం మండల్ కర్తాల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వీడుకోల సమావేశంలో సర్పంచ్ గుర్రం రాము మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిన సోదరికి ఆర్థిక పరీక్షల్లో 100% ఉత్తీర్ కు సాధించాలని సూచించారు. టాలెంట్ ఉన్న విద్యార్థులకు చేయూత అందిస్తామని ప్రతి విద్యార్థి తనకున్న ప్రతిభను పరీక్షల్లో ప్రదించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి సుమయ తాస్కిన్ వాట్స్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఆడబిడ్డ పెళ్లికి భరోసా కల్యాణ లక్ష్మి, పేద మధ్యతరగతి ప్రజలకు వరం సిఎంఆర్ఎఫ్: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,మార్చి09(వాయిస్ టుడే):మండల పరిషత్ కార్యాలయంలో 90 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులు,40 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యంపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి కళ్యాణ లక్ష్మి పథకం బరోసా కల్పిస్తుందని అన్నారు.పేద మధ్య తరగతి ప్రజలకు ఆసుపత్రి బిల్లుల చెల్లింపులతో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి అందిస్తూ ఆదుకుంటుంది అని అన్నారు.

# భైంసాలో రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ

**ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 09 : భైంసా పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద సబ్మ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్ (సామ్ వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆధునిక వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందజేశారు. భైంసా, కుంటాల, కుభీర్ మండలాలకు చెందిన పలు గ్రామాల రైతులకు స్ప్రే పంపులు, రోటవేటర్లు తదితర ఆధునిక వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రికరణ ద్వారా రైతులపై పడుతున్న కార్మిక వ్యయం తగ్గడంతో పాటు సాగు పనులు వేగంగా పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా ఉత్పాదకత పెంపొందించుకోవచ్చని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటే చిన్న, మధ్య తరహా రైతులు కూడా ఆర్థికంగా బలపడతారని ఆయన అన్నారు.పెరుగుతున్న సాగు ఖర్చులు, కార్మికుల కొరత వంటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పరికరాలను సబ్సిడీపై అందిస్తోందని తెలిపారు. పరికరాల పంపిణీతో పాటు వాటి వినియోగంపై అవగాహన, సాంకేతిక సహాయం కూడా రైతులకు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రవన్న ఆశయాన్ని కొనసాగిద్దాం

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లాకార్యదర్శి కె రాజన్న, కార్యదర్శి**



నిర్మల్ జిల్లా ప్రతినిధి ( వాయిస్ టుడే) మార్చ్ 09 : తేదీ 09:03:2026 నాడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ ఆలియాస్ రవన్న పదవ వర్ధంతి సభ సోమవారం రోజున నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగింది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు, జోహార్లు,తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కె రాజన్న మాట్లాడుతూ, కామ్రేడ్ రవన్న ఖమ్మం జిల్లా పోరాట కౌగిళ్ళ లోంచి విప్లవ శక్తిగా శ్రమికుడుగా ఎదిగిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడిగా,కామ్రేడ్ రవన్న ప్రజాపంథా బాటను నమ్మి ఆచరించాడు. అతివాద,మితవాద విధానాలను వ్యతిరేకించాడు ప్రతి కమ్యూనిస్టు ప్రజలతో మరింత సన్నిహితంగా అభిమాన నాయకుడి లాగా ఎదగాలని కోరుకున్నాడు తన ప్రత్యేక కృషి ద్వారా ఎందర్నో కార్యకర్తలుగానూ నాయకులుగాను సానుభూతిపరులుగాను తయారు చేశాడు నిత్యం నిత్య కృషి శీలుడు జీవితాన్ని విప్లవానికి స్వార్థకతగా మార్చుకున్నాడు 1984 సైజ్ గాంధీ పోరాటంలో 20 సంవత్సరాల సమీక్ష అడవి ఉద్యమం పాటల ఆచరణలో ఆ తర్వాత ప్రజాపంథా రాజకీయాలలో ఆయనదొక ముఖ్య పాత్ర. పార్టీకి దాదాపు 26 ఏళ్లు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసే పని చేశారు కేంద్ర కమిటీ సభ్యుడిగా రెండు శతాబ్దాలు పైగా పనిచేశాడు కొంతకాలం పాటు పోల్టి బ్యూరో సభ్యుడిగా కూడా ఉన్నాడు 2016మార్చి 9 వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ తో చనిపోయాడు. చనిపోయేనాటికి కామ్రేడ్ రవన్న వయసు 68 సంవత్సరాలు కామ్రేడ్ రవన్న ఆశించిన విశ్వసించిన సోషలిస్టు సమాజం స్వప్నం నూతన ప్రజాస్వామిక ఆశయం ఉన్నతమైనది. కామ్రేడ్ రవన్న బోధనల ద్వారా మనకు అర్థమవుతున్నది పాసిస్తూ పడగల బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులు స్వైర విహారం చేస్తున్న సమయంలో కామ్రేడ్ రవన్న పదో వర్ధంతిని జరుపుకుంటున్నాం.దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక పోరాటాన్ని అలాగే బలమైన సైద్ధాంతిక విప్లవ పోరాట ఉద్యమాన్ని నిర్మించడమే మన కర్తవ్యం గా తీసుకోవాలని కోరుతున్నాం 10న హైదరాబాదులో జరిగే రవన్న పదవ వర్ధంతి సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్లైన్ జిల్లా నాయకులు ఆ రామ లక్ష్మణ్ పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కే లక్ష్మి టి యు సి ఐ జిల్లా నాయకులు మురళి.రాజు. రవి. నరసయ్య .ధరణి. రాజేశ్వర్.అరుణ. లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సిడిడి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలి

**ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ డిమాండ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)మార్చ్ 09 : నిర్మల్ జిల్లా ఎస్ సి డి డి పరిధిలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ లో ఔట్సోర్సింగ్/యాక్టివిటీ విధానంలో పనిచేస్తున్న కార్మికుల కు పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలనీ కలెక్టరేట్ కార్యాలయంలో షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో వర్క్ చేస్తున్నా వంట కార్మికులు, స్లీపింగ్ నైట్ వాచ్మెన్ డే వాచ్మెన్ శానిటేషన్ వర్కర్లకు గత 13 నెలలుగా జీతాలు లేక తీవ్రంగా ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు పరిశుభ్రత భోజనం భద్రత తో అత్యంత కీలకమైన పనులు నిర్విరామంగా నిర్వహిస్తున్నప్పటికీ వీరికి నేటికీ జీతాలు ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడం వల్ల కుటుంబాన్ని పోషించడానికి ఇబ్బందికరంగా ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం వంట కార్మికులకు జీవో ఎంఎస్ నంబర్ 49 ప్రకారం వేతనాలు నిర్ణయించినప్పటికీ ఆ జీవో పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లకు పెండింగ్లో ఉన్న 13 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, జీవో ఎంఎస్ నంబర్ 60 ప్రకారం పూర్తి జీతాలు అమలు చేయాలని, అర్హులైన ఉద్యోగుల పేర్లు ఐఎఫ్ఎమ్ఐఎస్ పోర్టల్ లో నమోదు చేయాలని, ఉద్యోగ భద్రత, ఈపీఎఫ్ ఈఎస్ఐ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించాలని, ప్రతి నెల మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని, యాక్టివిటీ పద్ధతిని రద్దుచేసి, కనీసం ఔట్సోర్సింగ్ పద్ధతిని అమలు చేసి, జీవో ఎంఎస్ నెంబర్ 60 ను అమలు చేయాలి. అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఎస్ సి డి డి అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు నాయకులు గిల్లి రాకేష్, రాధా, వరలక్ష్మి, సంధ్య, సంతోషి,నయనతార తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ను కలిసిన మాజీ ఏఎంసీ అధ్యక్షుడు మధు

కరీంనగర్,మార్చి09(వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కరీంనగర్ మాజీ ఏఎంసీ అధ్యక్షుడు రెడ్డవేణి మధు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**- మోసానికి గురైతే హెల్ప్‌లైన్ 1930కు సమాచారమివ్వాలి**

**సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి**




వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, మోసానికి గురైతే హెల్ప్‌లైన్ 1930కు వెంటనే సమాచారమివ్వాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని సెయింట్ ఆంథోని మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ అవగాహన ఆదివారం నిర్వహించారు. మహిళలు, విద్యార్థినుల్లో సైబర్ భద్రతపై చైతన్యం పెంపొందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్స్, మ్యాట్రిమోనియల్ మోసాలు, ఫేక్ ఫ్రెండ్ రిక్వెస్టులు, బ్లాక్ మెయిలింగ్ వంటి నేరాల గురించి వివరించారు. సోషల్ మీడియాను వినియోగించే సమయంలో వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు లేదా మెసేజీలపై క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఖాతాలకు టూ ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఏర్పాటుతోపాటు ప్రైవసీ సెట్టింగ్స్ సరిచేసుకోవడం వంటి భద్రతా చర్యలను పాటించాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే షషష.ఎవఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని లేదా 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోని డిగ్రీ కళాశాల, తార డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలకు చెందిన 500కు పైగా విద్యార్థినులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ సీఐ రాము నాయుడు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఇన్స్పెక్టర్ కె.ఎస్.రవి, సిబ్బంది, సెయింట్ ఆంథోని డిగ్రీ కళాశాల డైరెక్టర్ విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సాగరమాత మహోత్సవాలు

### ఘనంగా రథోత్సవం

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పీఠాధిపతి

### సాగర మాత విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్







నాగార్జునసాగర్ మార్చు 9 వాయిస్ టుడే విజయపురి సౌత్ లోని సాగరమాత ( మేరీ మాత )ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సాగరమాత మహోత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిసాయి ముగింపు కార్యక్రమానికి గుంటూరు పీఠాధిపతులు భాగ్యయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మహోత్సవాల యొక్క గొప్పతనాన్ని వివరించారు సాగరమాత పుణ్యక్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాగరమాత విచారణ గురువులు పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్ మరియు వివిధ ప్రాంతాలకు చెందిన ఫాదర్స్ పాల్గొన్నారు. ఈ ఏడాది కూడా సాగరమాత మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు సాగరమాత ఆలయ ప్రాంగణంలో బొమ్మల దుకాణాలు మిఠాయి దుకాణాలు పెద్ద సంఖ్యలో వెలిశాయి జాయింట్ వీల్ రంగులరాట్నం వంటి ఎన్నో కూడా ఇక్కడ ఉండడం తోటి ఇక్కడికి వచ్చిన భక్తులు పిల్లలు ఎంతో ఆనందంగా గడిపారు సాగరమాత ఆలయ మొత్తం కూడా రంగురంగుల విద్యుత్ దీపాలతోటి సుందరంగా అలంకరించారు సాగరమాత ముగింపు కార్యక్రమంలో సాగరమాత రథోత్సవాన్ని కూడా ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాగరమాత భక్తులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

# మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా జానకి రెడ్డి

### ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయం కృషి చేస్తా



నాగార్జునసాగర్,మార్చి 9 (వాయిస్ టుడే)

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న శ్రీమతి జానకి రెడ్డిని ఫోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు వోరగంటి ఆనంద్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మహిళా ఉద్యమకారులు పోషించిన పాత్ర వెలకట్టలేనిదని,వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి ఈ నియామకం జరిగినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళా విభాగం బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను ఉద్యమకారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా,వారి గొంతుకగా నిలబడతాను అలాగే క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి మహిళా ఉద్యమ కారిణికి అండగా ఉంటాను,తమపై నమ్మకంతో మహిళా దినోత్సవం సందర్భంగా ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు వోరగంటి ఆనంద్ కు జానకి రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## హత్నూర నుంచి పటాన్చెరు నైట్ హోల్ట్ బస్ కోసం వినతి

వైస్ టుడే నర్సాపూర్ : సంగారెడ్డిలో ఆర్టీసీ ఆర్ఎం గారిని కలిసి హత్నూర టు పటాన్చెరు నైట్ హార్ట్ బస్ వేయాలని హత్నూర సర్పంచ్ ఎల్లయ్య మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మి రవికుమార్ వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎం గారు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు ఈ బస్సు సౌకర్యం వలన విద్యార్థులకు ఇతర పనుల నిమిత్తం వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఉండవని వారు తెలిపారు ఈ బస్సు వేయడం వలన విద్యార్థులకు ఇతర పనుల నిమిత్తం వెళ్లే వారికి ఇబ్బందులు తిరుతాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానస రవీందర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ మిరాజ్ పండుగ శేఖర్ బ్యాగరీ బాలు తదితరులు పాల్గొన్నారు

# రెండు సంవత్సరాలు జైలు శిక్ష

# 2000 జరిమానా విధించిన స్పెషల్ మొబైల్ కోర్టు తీర్పు




వాయిస్ టుడే మహబూబ్‌నగర్ జిల్లామార్చు 9జడ్చర్ల /నవాబ్ పేట్ మండలం పరిధిలో నమోదైన దోపిడీ కేసులో నిందితుడికి న్యాయస్థానం శిక్ష విధించింది. ఈ కేసుకు సంబంధించి 09-03-2026 తేదీన మహబూబ్నగర్ జిల్లా స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి మొహద్ మునవర్ హుస్సేన్ తీర్పు వెలువరించారు.వివరాలలోకి వెళితే, 07-12-2024 తేదీన కాకర్లపహాడ్ గ్రామ పరిధిలో నిందితుడు పుంటికూర కర్ణాకర్ రెడ్డి కుచూర్ గ్రామం, నవాబుపేట్ మండలం, చెందిన మహిళ బాధితురాలిని ఉడందాపూర్ గ్రామానికి వదిలేస్తానని చెప్పి తన మోటార్ సైకిల్‌పై ఎక్కించుకున్నాడు. అనంతరం కాకాజాల గ్రామ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో బెదిరించి, బీర్ బాటిల్‌తో తలపై దాడి చేసి గాయపరిచి, ఆమె వద్ద ఉన్న సుమారు 4 గ్రాముల బంగారు నల్లపుసల దండ మరియు 20 తులాల వెండి కాళ్ల గొలుసులు (మొత్తం విలువ సుమారు రూ.20,000) దోచుకొని మోటార్ సైకిల్‌పై పారిపోయాడు.ఈ ఘటనపై నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 263/2024 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణ అనంతరం నిందితుడిపై చార్జ్‌షీట్ దాఖలు చేయగా, మహబూబ్ నగర్ స్పెషల్ మొబైల్ కోర్టులో విచారణకు వచ్చింది.కేసులో సమర్పించిన సాక్ష్యాధారాలు, సాక్షుల వాంగ్మూలాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి, బి ఎం ఎస్ సెక్షన్ 309(6) ప్రకారం 2 సంవత్సరాల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఈ కేసు దర్యాప్తును మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ సీఐ గాంధీ నాయక్ నిర్వహించారు. కోర్టులో ప్రభుత్వ తరఫున ఏ పి పి ఎస్.ఎన్. విశ్వ రేఖ వాదనలు వినిపించారు. ప్రస్తుతం నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ గా విక్రమ్ ఎస్ఐ విధులు నిర్వహిస్తున్నారు. కేసు డాక్యుమెంటేషన్ పనులను నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సి డి ఓ ఎం. విజయ్ కుమార్, పీసీ 1095 నిర్వహించారు.ఈ తీర్పుతో నిందితుడికి తగిన శిక్ష విధించబడిందని పోలీసులు తెలిపారు.ఈ కేసు విచారణ నందు పనిచేసిన న్యాయ శాఖా అధికారులను మరియు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి.జానకి, అభినందించారు.

# మహిళలు ఏ పాత్రనైనా సామర్థ్యవంతంగా నిర్వహించగలరు

### జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఆస్మా



వాయిస్ టుడే, ఝరాసంగం మార్చి 09 : జహీరాబాద్ మండలంలోని తుంకుంట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇంటికో తులసి మొక్కతో పాటు వివిధ రకాల పూల మొక్కలను మహిళలకు అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఆస్మా గారు అన్నారు:"రెండు రెక్కలూ బలంగా ఉంటేనే పక్షి ఎగరగలదు. అదే విధంగా మానవాళి ప్రగతికి స్త్రీ పురుషులు సమానంగా శక్తిగా నిలవాలి. సమభావన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. సమాజ నిర్మాణంలో స్త్రీలు నిజమైన ఆర్కిటెక్టులు. తోటి వనితలను ప్రోత్సహించడం, అండగా నిలవడం, వారి కాళ్లపై వారు నిలబడేందుకు సహకరించడంఆలోచనాపరులైన ప్రతి మహిళా కర్తవ్యమే" అని అన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకులు సుజాత, చంద్రకళ, స్వప్న, ఈశ్వరమ్మ, మమత, అంజలి, చంద్రమ్మ, లక్ష్మమ్మ, పవిత్ర, ఉమా తదితరులు పాల్గొన్నారు.



## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

### ::: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.. ప్రజావాణికి 352 దరఖాస్తులు

కరీంనగర్,ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే):ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని,శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,లక్ష్మి కిరణ్,ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపి ఒక వ్యక్తి

### మరణానికి కారకుడైన డ్రైవర్ రీమాండ్ కు తరలింపు

చేవెళ్ల... మార్చి 9(వాయిస్ టుడే) : మద్యం మత్తులో వాహనం నడిపి ఒక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట మండలం మాదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నర్సింలు శంకర్ పల్లి మండల పరిధిలోని అల్ట్రాటెక్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తూడు. రాత్రి 11గం తన డ్యూటీ ముగించుకొని తమ బంధువుల ఇంటికి బయలుదేరగా,పతేపూర్ దగ్గర ఎదురుగా వస్తున్న కారు మద్యం సేవించి ఆజాగ్రతగా నడుపుతున్న మహాలింగపురం గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి , నర్సింలు టక్కరి ఇవ్వాగ అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, లక్ష్మా రెడ్డి మహాలింగాపూర్ వెళ్దామని శంకరపల్లి నుంచి బయలుదేరి ఫతేపూర్ గ్రామ శివారులో వెళ్లగానే ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని గమనించ కుండా మద్యం మత్తులో అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి యాక్సిడెంట్ చేసి అతని మరణా నికి కారణమైనందుకు లక్ష్మారెడ్డి ని,రిమాండ్ కు తరలించినట్లు శంకరపల్లి సిఐ శ్రీని వాస్ గౌడ్ తెలిపారు. మృతుడు నర్సింలుకి ముగ్గురు పిల్లలు. మద్యం మత్తులో చేసే రోడ్డు ప్రమాదాలను హత్యలు గా పరిగణించబడతాయని, మద్యం తాగి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు చేసే వాళ్ళని ఉపేక్షించేది లేదని, కచ్చితంగా చట్టప్రకారం రిమాండు కు తరలించడంజరుగుతుందని,స్టేషన్లో బెయిల్ ఇవ్వడం జరగదని, సిఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.



## కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

### దక్షిణమధ్య రైల్వే జీఎం ను కలిసిన బీఆర్ఎస్ నేతలు

హనుమకొండ, వాయిస్ టుడే: గత 40 ఏళ్లుగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం స్థానికులు డిమాండ్ చేస్తున్నారని, స్థానికుల డిమాండ్ మేరకు వారికే ఉద్యోగావకాశాలు కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో కాజీపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కృషి వల్ల ఇటీవల కోచ్ ఫ్యాక్టరీ మంజూరు అయ్యిందని,స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు. పదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం కాజీపేటకు వ్యాగన్ ఫ్యాక్టరీ ప్రకటన చేయగా రాష్ట్రంలోని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలోని నాయకులు స్థానిక రైతులతో మాట్లాడి భూములు ఇవ్వడానికి ఒప్పించారని చెప్పారు. ఈ సందర్భంగా చాలా మంది రైతులు తక్కువ ధరతో భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని తెలిపారు. కాజీపేట రైల్వే డివిజన్ కావాలని కోరగా అది రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుందని జీఎం చెప్పారని తెలిపారు. భూ నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోరాటం చేశారని ఆయన కృషి వల్లనే ఇప్పుడు పనులు జరుగుతున్నాయని తెలిపారు. భూ సేకరణ సమయంలో ఇబ్బందులు అయ్యాయని, నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రైతులతో మాట్లాడి భూములు ఇప్పించానని పేర్కొన్నారు. లాతూర్ లో ఎలాగైతే స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చారో అదే ప్రకారం కాజీపేట లో కూడా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ రావు,నాయకులు నార్లగిరి రమేష్,దువ్వ కనకరాజు,కొండ్ర శంకర్,భూ నిర్వాసితులు పాల్గొన్నారు.



## దుండిగల్ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 9(వాయిస్ టుడే ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్లో గల శ్రీశ్రీశ్రీ గొల్ల కెతమ్మ బలిజ మేడలమ్మ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈరోజు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ హాజరయ్యి ఆ మల్లికార్జున స్వామివారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు...అనంతరం అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి ప్రేమ్, ఉదయ్, మరియ ఆలయ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు...

# బీజేపీ నూతన ప్రజాప్రతినిధులతో 14న అంజన్న ఆశీర్వాద యాత్ర

## వేలాది మందితో కలిసి బండి సంజయ్ మహా పాదయాత్ర

## నూతన ప్రజాప్రతినిధులతో కలిసి అంజన్నకు మొక్కులు తీర్చుకోనున్న బండి సంజయ్

## మహాపాదయాత్ర ఏర్పాట్లపై గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు



కరీంనగర్,మార్చి 09(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,ఉప సర్పంచులు,సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు,కార్పొరేషన్ కార్పొరేటర్లు, మేయర్,డిప్యూటీ మేయర్ తోపాటు దాదాపు 10 వేల మంది కార్యకర్తలతో కలిసి ఈ మహా పాదయాత్ర చేయబోతున్నారు.కరీంనగర్ మేయర్ పదవిని బీజేపీకి అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలోని నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులందరితో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడక వచ్చి మొక్కులు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రకటించిన విషయం తెలిసిందే.ప్రజలంతా బీజేపీని ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని అప్పగించడంతోపాటు పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో గతంతో పోలిస్తే అత్యధికంగా పంచాయతీ వార్డు సభ్యులు,సర్పంచ్,కౌన్సిలర్, కార్పొరేటర్ స్థానాలను గెలుచుకోవడంతో ఇచ్చిన మాట ప్రకారం మొక్కులు తీర్చుకునేందుకు బండి సంజయ్ సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఈ మహా పాదయాత్రకు "అంజన్న ఆశీర్వాద యాత్ర"అని నామకరణం చేశారు. ఈనెల 14న ఉదయం 7 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహాపాదయాత్రను ప్రారంభిస్తారు. పాదయాత్ర విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్ల కోసం డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని బండి సంజయ్ నియమించారు.బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల ఇంఛార్జ్ లు భండారి శాంతికుమార్,మోహన్ రెడ్డి,ఆయా జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి,కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్,కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ ఈ కమిటీలో ఉన్నారు.వీరంతా సమావేశమై పాదయాత్ర విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. వీరితోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు సైతం మహాపాదయాత్ర ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. మరోవైపు ఈ మహాపాదయాత్రలో బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగులు వేసేందుకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలంతా సిద్ధమయ్యారు.ఈ మేరకు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి ఫోన్లు చేసి తాము పాదయాత్రకు వస్తామని పేర్లు నమోదు చేసుకుంటున్నారు. పార్లమెంట్ పరిధిలోని పోలింగ్ బూత్ కమిటీ సభ్యుల మొదలు,మండల, జిల్లా,పార్లమెంట్ స్థాయి నాయకులంతా ఈ మహాపాదయాత్రలో పాల్గొంటారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని మహా పాదయాత్ర కమిటీ సభ్యులు మనోహర్ రెడ్డి,శాంతికుమార్, మోహన్ రెడ్డి,క్రిష్ణారెడ్డి,రెడ్డబోయిని గోపీ,బోయినిపల్లి ప్రవీణ్ రావు తెలిపారు.పూర్తిగా భక్తి పాటలు, డప్పు చప్పుళ్లతో ఆధ్యాత్మిక భావన పెంపొందించేలా ఈ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు.14న ఉదయం 7 గంటలకు కరీంనగర్ మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుంది. రేకుర్తి,కొత్తపల్లి,గంగాధర, కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకుంటారు.దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు.మరోవైపు నూతన ప్రజాప్రతినిధులతో కలిసి బండి సంజయ్ పాదయాత్రకు వస్తుండటంతో ఆయా గ్రామాల్లోని, కాషాయ కార్యకర్తలు,హిందుత్వ వాదుల్లో జోష్ నెలకొంది.సంజయ్ పాదయాత్రకు మంగళహారతులు, పూలతో ఘన స్వాగతం పలకాలని నిర్ణయించారు.వేసవి కాలం ప్రారంభం కావడంతో దారిపొడవునా పాదయాత్ర చేసే కార్యకర్తలు మంచినీళ్లు, మజ్జిగ ప్యాకెట్లతోపాటు అవసరమైన మేరకు పులిహోర ప్యాకెట్లను కూడా సిద్ధం చేయనున్నారు.

# మహిళలే సమాజానికి ఆధారం

# ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమే: ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి: బండి పద్మ








ఉప్పల్, మార్చి 09 (వాయిస్ టుడే న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్‌లో బీజేపీ పార్టీ మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే N. V. S. S. Prabhakar ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే బీజేపీ మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ మహిళ సమాజానికి ఆధారం అని, అమ్మగా, భార్యగా, కూతురుగా కుటుంబాన్ని కాపాడుతూ సమాజ అభివృద్ధికి మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళ భూమిలా సహనశీలి, త్యాగమూర్తి అని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, రాజకీయాలు, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు బలోపేతం అయినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమని, సమాజం మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బండి పద్మ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా బలపడినప్పుడే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై నేరాల సంఖ్య పెరిగిందని ఆరోపించారు. మహిళల భద్రత ప్రభుత్వ బాధ్యత అని, అది ఎవరూ ఇచ్చే భిక్ష కాదని స్పష్టం చేశారు. ఇల్లు, పాఠశాల, ఆసుపత్రి వంటి ప్రతి వ్యవస్థ సక్రమంగా నడవాలంటే మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆమె తెలిపారు. మహిళలను "వంటింటి మహారాణి" అని చెప్పినా వంటింటి పాత్రలపై మాత్రం పురుషుల పేర్లు ఉండటం సమాజంలోని అసమానతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ చేసి సత్కరించారు. సమాజానికి వారు అందిస్తున్న సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు చింతకింది ప్రవీణ్, కనావత్ రాజు, పుల్లూరు భాస్కర్, కొండేరు స్రవంతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైల్వే టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్)లో గర్భిణీలకు ప్రత్యేక కోటా కల్పించాలి

## రైల్వే శాఖ మంత్రి కి కాలపురెడ్డి సాయిబాబా లేఖ...




సికింద్రాబాద్, మార్చ్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): రైల్వే టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్) విషయం లో గర్భిణీ స్త్రీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేక కోటా కల్పించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవి కు విభాగీయ రైల్వే వినియోగదారుల సలహా కమిటీ సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా లేఖ రాశారు. తరుచుగా దక్షిణ మధ్య రైల్వే జోన్ నందు రోజు వారిగా లక్షలాది మంది ప్రయాణికులు వాళ్ళ అత్యవసరాల కోసం ప్రయాణిస్తున్నారనీ, అందులో వృద్ధులకు, వైకల్యం ఉన్న వ్యక్తులకు, మహిళలకు, ఉద్యోగుల కార్డు ఉన్న వారి కోసం, ప్రీమియం, తత్కాల్ అని ప్రత్యేక కోటా సౌకర్యం ఉందని, కాని గర్భిణీ స్త్రీలు రిజర్వేషన్ టికెట్ నిర్ధారణ (కన్ఫర్మేషన్) కాకపోవడం వల్ల జనరల్ బోగి లలో ప్రయాణించడానికి అష్టకష్టాలు పడుతున్నారనీ తెలిపారు. రైల్వే టికెట్ బుక్ చేసినప్పుడు వారి మెడికల్ సర్టిఫికేట్ ను గమనించి వారికి ప్రత్యేక కోటా ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని వారి టికెట్ కన్ఫర్మేషన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటుగానే ప్రయాణికుల వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా క్యాటరింగ్ & ఆహార పదార్థాల నాణ్యత విక్రేతల నుండి లభించడం లేదని, అధిక ధరలు – స్టేషన్లలో ఆహారం అందుబాటులో లేవన్నారు. సాంకేతిక & మౌలిక సదుపాయాల సమస్యలు ఫ్యాన్లు, లైట్లు లేదా ఛార్జింగ్ పాయింట్లు పనిచేయకపోవడం వాష్‌రూమ్ లలో నీటి కొరత ఏర్పడుతుందన్నారు. సరైన సమాచారం లేకపోవడంతో ప్లాట్ ఫామ్ లలో ఆకస్మిక మార్పులు గందరగోళం ఏర్పడుతుందన్నారు. రైళ్ల ఆలస్యం లేదా రూట్ మార్పుల గురించి సరైన ప్రకటనలు లేవనీ, చివరి నిమిషంలో రైలు రద్దు చేయడం వాళ్ళ ప్రయాణికులు అష్టకష్టాలు పడుతున్నారనీ తెలిపారు. టిక్కెట్ల కొనుగోలు సమస్యలు ధృవీకరించబడిన టిక్కెట్లను పొందడంలో ఇబ్బంది. ఏజెంట్‌లు ద్వారా అధిక ఛార్జీలు – ఆ సమయానికి తత్కాల్ టికెట్ అందుబాటులో లేకపోవడం వంటివి ఎదురవుతున్నాయన్నారు.మురికి కోచ్‌లు, టాయిలెట్ లు, ప్లాట్‌ఫారమ్ లు అపరిశుభ్రంగా ఉంటున్నాయని, అపరిశుభ్రమైన ఆహారం, నీటి నాణ్యత లేకుండా పోతుందన్నారు. అంతేకాకుండా జనరల్ కంపార్ట్‌మెంట్ లలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల రిజర్వేషన్ కంపార్ట్‌మెంట్ లలో ప్రయాణించడం సమస్యగా మారుతుందన్నారు. సామాను, వ్యక్తిగత వస్తువుల దొంగతనం. భద్రతా సమస్యలు, సహ ప్రయాణీకులు లేదా అనధికార విక్రేతల వేధింపులు లేదా దుర్వినియోగం. దూర ప్రాంతాలలో ఆర్పిఎఫ్ (రైల్వే రక్షణ దళం) ఉనికి లేకపోవడం వంటి విషయాలను రైల్వే మంత్రి దృష్టి కి లేఖ ద్వారా తెలియజేశారు.



## పాత విధానంలోనే డిగ్రీ లెక్చరర్ పరీక్ష నిర్వహించాలి

## జీవో నెం. 4 రద్దు చేయాలి..ఐక్య విద్యార్థి సంఘాలు

సికింద్రాబాద్, మార్చ్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): డిగ్రీ లెక్చరర్ నియామక పరీక్షలను గతంలో ఉన్న విధానంలోనే నిర్వహించాలని, జీవో నెంబర్ 4 ను వెంటనే రద్దు చేయాలని డిగ్రీ లెక్చరర్ అభ్యర్థుల సంఘం నిరుద్యోగ జేఏసీ నాయకురాలు అస్మా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నెట్, సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు పరీక్ష రాసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవో నెం.4 వల్ల నెట్, సెట్ అర్హతలు కలిగిన అనేక మంది అభ్యర్థులు పరీక్ష రాసే అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డిమాండ్లపై అవగాహన కల్పించేందుకు రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలను సందర్శిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులను ఏకతాటిపైకి తీసుకురానున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఓయూ నాయకుడు ఉదయ్ కుమార్, నిరుద్యోగ జేఏసీ నాయకుడు మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి...

## ::: బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ చుక్క గణేష్ ముదిరాజ్

సికింద్రాబాద్, మార్చ్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): పదవ తరగతి విద్యార్థులు ఆందోళన చెందకుండా ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని సంఘ సేవకులు, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ చుక్క గణేష్ ముదిరాజ్ సూచించారు. ఈ మేరకు సోమవారం లాలాపేట లోని శ్రీ దుర్గా హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్, గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, విద్యా మందిర్, ఎస్ ఎస్ మోడల్ హై స్కూల్, అక్షర మోడల్ హైస్కూల్లో చదువుతున్న సుమారు 350 కి పైగా పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్యాడ్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు సంవత్సరం మొత్తం విద్యను అభ్యసించి పరీక్షలకు సిద్ధమవుతారని ఈ సమయంలో వారికి ఎగ్జామ్ ప్యాడ్స్ లేకపోవడంతో ఆందోళనకు గురై ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుందని దీనితో పరీక్ష సరిగ్గా రాయలేక పోతారని తెలిపారు. ఆ పరిస్థితి విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశంతో 10వ తరగతి ఎగ్జామ్స్ రాసే విద్యార్థులకు అందరికీ ఎగ్జామ్స్ ప్యాడ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, పోచయ్య యాదవ్, బిక్షపతి యాదవ్, తునుకోజు శ్రీనివాస్ చారి, ప్రకాష్ గౌడ్, నవీన్ కుమార్, శశి, ప్రమోద్ కుమార్, మహేష్, నేతికారి మహేష్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ వంటి వాటికి దూరంగా ఉండాలి..

### చిక్కడపల్లి ఎస్ఐ అబిలాష్...

### భగత్ సింగ్ ఆశయ సాధనకై విద్యార్థి యువత ముందుండాలి..

### ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివాస్..

సికింద్రాబాద్, మార్చ్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): యువత డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ వంటి వాటికి అలవాటు పడి వారి జీవితాలని నాశనం చేసుకుంటున్నారనీ, అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలినీ చిక్కడపల్లి ఎస్ఐ అబిలాష్ సూచించారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ–డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాహిద్ భగత్ సింగ్ యువజన ఉత్సవాల సందర్భంగా బాగ్లింగంపల్లి సరోజినీ గ్రౌండ్ లో కబడ్డీ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిక్కడపల్లి ఎస్సై అభిలాష్, ఎస్ ఎఫ్ ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారన్నారు. భగత్ సింగ్ అతిచిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కిన వ్యక్తి, దేశం కోసం, స్వతంత్ర సాధన కోసం పోరాడిన వ్యక్తి భగత్ సింగ్ అంటేనే యూత్ కి ఐకాన్ అని ఆయన వర్ధంతి సందర్బంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ హైదరాబాద్ కమిటీలు ఇలాంటి బహుముక కార్యక్రమలు నిర్వహించడం అభినదనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు అశోక్ రెడ్డి,లెనిన్, డివైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి జావీద్ నాయకులు రాజయ్య, నాగేందర్, రజనీకాంత్, ప్రవీణ్,అశ్వక్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ ఎమ్మెల్యే కలెక్టర్**

**ప్రత్యేక ఆకర్షణగా స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ “రచ్చ“ రవి ప్రదర్శన**

**జీడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**






హనుమకొండ,వాయిస్ టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జీడబ్ల్యూఎంసి ఆధ్వర్యంలో హన్మకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన వేడుకలు అట్టహాసం గా జరిగాయి. ఈ వేడుకలకు నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమదంపతులు,హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జీడబ్ల్యూఎంసి స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ “రచ్చ రవి“ పాల్గొని తన మాటలతో మిమిక్రీతో శానిటేషన్ సంబంధ తడి,పొడి చెత్తను వేరుగా అందించడం,డ్రైన్ లలో చెత్త ను వేయకుండా ఉండడం తదితర అంశాలను తనదైన కామెడీతో ఆహుతులను అలరిస్తూ,ఆలోచింపజేసే విధంగా ప్రదర్శన నిర్వహించారు. మహిళా గొప్పదనాన్ని తెలియజేస్తూ “నీ రుణం తీరేది ఎట్లా?“ అనే పుస్తకాన్ని రచించి మాతృదినోత్సవం (మే 10)న ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు.

### షీ టీమ్ ఆధ్వర్యంలో షార్ట్ ఫిలిం

ఈ సందర్భం గా షీ టీమ్ వారు రూపొందించిన షార్ట్ ఫిలిం ను ప్రదర్శించి మహిళల పై వేధింపులకు పాల్పడితే తమకు సమాచారం అందజేయాలని షీ టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులు, సిబ్బందిని అతిథులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమ ప్రాంబోత్సవానికి ముందు అతిథులు కళాక్షేత్రం ఆవరణ లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. బల్దియా పరిధి లోని 66 మహిళా సంఘాలకు 7 కోట్ల 85 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలకు చెందిన చెక్కు ను అతిథులు సంఘ సభ్యులకు అందజేశారు. అంగన్వాడీ టీచర్ లు,మహిళా కార్పొరేటర్ లు వివిధ జానపద గీతాలకు లయబద్ధంగా నృత్యాలు చేసి కార్యక్రమాన్ని మరింత హుషారుగా మార్చారు. కార్యక్రమ నేపధ్యం ను పురస్కరించుకొని మేయర్ జిల్లా కలెక్టర్ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా కార్పొరేటర్లు జన్ను షీబారాణి అనిల్,విజయ శ్రీ రజాలీ,కల్పన,స్వాతి,రజిత,మహిళా అధికారుణులు,మెప్మా కు చెందిన ఎస్ హెచ్ జీ బృందాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు

### ::: స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను

నాచారం (వాయిస్ టుడే):“పదో తరగతి పరీక్షలు మీ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం. భయం వీడి, పూర్తి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి, మీకు విజయం కలగాలని స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను ఆకాంక్షించారు. సోమవారం వైదేహి డాల్ఫిన్ హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ భారతి గారు తో కలిసి కుమార్ షాను పాల్గొన్నారు. మీరు గత ఏడాది కాలంగా పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కే సమయం వచ్చింది. ప్రశాంతంగా, ఏకాగ్రతతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఆశిస్తున్నాను.“ “పరీక్షలు అంటే భయం కాదు, అది మీ తెలివితేటలను నిరూపించుకునే ఒక అవకాశం. ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన మనసుతో సమాధానాలు రాయండి.“

**విజయం మీదే.**

: “నీ శ్రమపై నీకు నమ్మకం ఉంటే, విజయం తప్పకుండా నీ వరిస్తుంది. పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.“



## ఫోటో జర్నలిస్టు వెంకన్నను పరామర్శించిన ఎమ్మెల్యే

### కుటుంబసభ్యులకు పరామర్శ.. అవసరమైన సహాయం అందిస్తానని హామీ

హనుమకొండ,వాయిస్ టుడే: హనుమకొండ జిల్లా నమస్తే తెలంగాణ సీనియర్ ఫోటో జర్నలిస్టు గొట్టె వెంకన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. హనుమకొండ బాలసముద్రంలోని శ్రీ చక్ర హాస్పిటల్‌కు వెళ్లిన ఎమ్మెల్యే నాయిని అక్కడ చికిత్స పొందుతున్న వెంకన్న ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన ప్రస్తుత ఆరోగ్యం గురించి వైద్యులను కూడా విచారించి వివరాలు తెలుసుకున్నారు. వెంకన్నకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించిన ఎమ్మెల్యే నాయిని అనంతరం కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకన్న త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్,హనుమకొండ RTA మెంబర్ పల్లకొండ సతీష్,సీనియర్ ఫోటో జర్నలిస్ట్ గోకారపు శ్యామ్,వీరగోని హరీష్ ఉన్నారు.

## టైలర్స్ కాలనీలో జామ మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : బీరంగూడ డివిజన్ పరిధిలోని టైలర్స్ కాలనీ లోని జామ మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించి, ప్రార్థనల్లో పాల్గొన్నారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ మాసం మనలో ప్రేమ, సహనం మరియు పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండాలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక సౌభ్రాతృత్వాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని సీనియర్ నాయకులు కార్యకర్తలు ముస్లిం మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు



## చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి, మార్చి 9(వాయిస్ టుడే): చందానగర్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ (రాసూ) విజయ్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని సన్మానించి వారికి స్మారక చిహ్నాలు, కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దీన్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో బి.సి బిట్టు -చట్ట సభలలో 50% రిజర్వేషన్ల సాధనకైమర్చి 30-31 చలో ఢిల్లీ

హైద్రాబాద్ మార్చ్ 9 : పార్లమెంట్ లో బి.సి బిట్టు -చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ల సాధనకై మర్చి 30-31 చలో ఢిల్లీ కాశర్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు.రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పర్టు చేసిన మీడియా సమావేశం లో సంఘ నేతలు గుజ్జ సత్యం, సి.రాజేందర్,అనంతయ్య,పగిల్లు సతీష్,నిఖిల్ పటేల్.శివ,బాలయ్య లతో కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, కర్నాటక ఒకప్పా మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు వద్ద యెత్తున పోల్గొంటారని తెలిపారు. మేధావులు మరియు ఈ సెమినార్ లో కేంద్రమంత్రులు, అన్ని వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పాల్గొంటారని తెలిపారు.

# మహిళా శక్తి అనంతం: బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్



హైదరాబాద్, మార్చి 09: సృష్టికి మూలం మహిళ అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కళ్యాణ నాయక్ అన్నారు. మహి ళలను గౌరవించడం భారతీయ సంప్రదాయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నవ యువత యువజన సంఘం ఆధ్వర్యంలో కోటకొండలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి, మహిళా దినోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా సత్కరించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి, పూల వర్షం కురిపించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్యంగా కోటకొండ సర్పంచ్ వెంకట రాములు గౌడ్, పరిసర గ్రామాలైన అభంగాపూర్ సర్పంచ్ రవి, తిరుమలపూర్ సర్పంచ్ లక్ష్మయ్య ,బొమ్మను పాడు సర్పంచ్ రాజు, ఊటుకుంట తండా సర్పంచ్ వెంకట్ నాయక్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను కూడా నవ యువత నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ . మహిళల స్వావలంబన కోసం, మహిళల ఆత్మగౌరవం కోసం ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని చెప్పారు. దేశ స్వాతంత్రానంతరం చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు చేసిన ఘనత నరేంద్ర మోడీని వివరించారు. భారత ఇతిహాసాలలో సైతం మహిళల స్థానం అగ్రగామి అని, మహిళలు లేనిదే సృష్టి లేదని వివరించారు. మహిళా అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలతో పాటు నేడు సమాజంలో వస్తున్న అనేక విభిన్న రంగాలలో కూడా ప్రతిభ చూపి మహిళలు రాణించాలన్నారు. వంటింటికే పరిమితం కాకుండా, ఆకాశంలో సగం అని చెప్పారు. పురుషులకు పోటీగా అన్ని రంగాలలో కూడా దీటుగా పనిచేస్తున్న మహిళలను ప్రోత్సహిస్తేనే కుటుంబ అభివృద్ధి సాధ్యమని అన్నారు. మహిళల సహకారం లేనిదే సమాజం ముందుకు సాగదని, ప్రతి పురుషుడి విజయం వెనకాల ఒక మహిళ ఉంటుందన్నారు. తల్లిగా, భార్యగా, గృహిణిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తుందని చెప్పారు. అనంతరం భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్, నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ.. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం కోటకొండలో మార్చి 8, 2020 తేదీన స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభించడం ఒక చరిత్ర అని చెప్పారు. అది శుభదినము అని, కోటకొండ గ్రామంలో అంతటి బహిరంగ సభ, అంతటి వేడుక కనివిని ఎరుగని స్థాయిలో నిర్వహించడం నవ యువత నాయకుల గొప్పతనం అని కొనియాడారు. అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి చేత స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించడం కోటకొండలో మరుపురాని, తిరుగురాని మహోన్నత అద్భుత ఘట్టం అని గుర్తు చేశారు. దాని గురించి ఎన్ని సార్లు చెప్పుకున్నా, ఎంత చెప్పుకున్నా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు. నాటి మధుర స్మృతులు నిలిచే ఉంటాయన్నారు. ఎటువంటి రాజకీయ నాయకుల సహకారం లేకున్నప్పటికీ, కార్యక్రమాన్ని న భూతో న భవిష్యత్ అనే రీతిలో తీర్చిదిద్దడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అదేవిధంగా విగ్రహాన్ని ఆవిష్కరించిన రోజే తాను నారాయణపేట జిల్లా ఎయిజూ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం నా అదృష్టమని అన్నారు. విగ్రహ ఆవిష్కరణకు, పార్టీలో తన బాధ్యతలకు అవినాభావ సంబంధం ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

**నికార్సైన కార్యకర్తకే BJP జిల్లా అధ్యక్ష బాధ్యత : బాలస్వామి**

నిజమైన, నికార్సైన సిద్ధాంతంతో స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని ఆచరించడం వల్లే నారాయణపేట తొలి బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యత చేపట్టినట్లు పగడాకుల శ్రీనివాస్ గారిని నవ యువత వ్యవస్థాపక అధ్యక్షులు బాలస్వామి ప్రశంసించారు. ఒక మహాకార్యం సఫలీకృతం కావాలంటే భగవంతుడి ఆశీర్వాదం ఉండాలని, అదేవిధంగా కల్మషం లేని మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. రామాయణ మహా భారతాలలో కూడా పాండవులకు, శ్రీరాముడికి ఇబ్బందులు తప్పలేదని అన్నారు .కానీ, ఇబ్బందులు పెట్టిన వారు కాల గర్భంలో కలిసిపోయారని, కష్టాలు పడ్డ పాండవులు, రాముడు చరిత్రలో దేవుళ్ళుగా మిగిలిపోయారని చెప్పారు. దేవతలకు సైతం రాక్షసుల వల్ల ఇబ్బందులు కలిగాయని, అమృతం చిలుకుతున్న సందర్భంలో రాక్షసుల బెడద తప్పలేదని చరిత్ర ఉదహరించారు. అంతిమంగా ఏ చరిత్ర చూసుకున్న కూడా మంచి వాళ్లకు ఇబ్బందులు తప్ప లేదన్నారు. చరిత్ర సృష్టించడం నవ యువత యువజన సంఘం లక్ష్మని, రాబోవు రోజులలో కోటకొండలో చెరిగిపోని శాశ్వతమైన పనులు కూడా చేపట్టేందుకు ముందుంటామన్నారు. తమ కార్యంలో ఎవరిని కాపీ కొట్టలేమని, నకిలీ పనులు అసలే చేయ లేమని బాలస్వామి ఘాటుగా స్పందించారు. మంచితనం చేతకానితనం కాదని స్పష్టం చేశారు. నవ యువత అంటే చరిత్రకు ఆధ్యులం..బాధ్యులం అని బాలస్వామి స్పష్టం చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కోటకొండ సీనియర్ నాయకులు స్రుతి కిషన్ రావు గారు మాట్లాడుతూ ధర్మకార్యంలో యువత ముందుకు సాగాలన్నారు. క్రమశిక్షణ గల కార్యకర్తలు విద్యార్థులతోనే ఊరు దేశం బాగుపడుతుందని చెప్పారు. అంతకుముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి, కొబ్బరికాయలు కొట్టి అంజలి ఘటించారు. నవ యువత యువజన సంఘం నాయకులు పగుడాకుల రవి, ఎంగలి సిద్దు, చర్లపల్లి అంజి, కమ్మరి మహేష్, చెవుల రవి , డాక్టర్ సురేందర్, ఎంగలి నవీన్, చుక్క గోవిందు, చుక్క రాజు, సాకలి రామకృష్ణ, కావలి నరసింహులు, కంచె కుమార్, వేపూరు కాంతు రెడ్డి, చుక్క ఆశప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అనుమతులు నివాసానికి.. నిర్మాణాలు వాణిజ్యానికి!

### ::: అక్రమ కట్టడాలపై యాసారం మహేశ్వర్ ఆగ్రహం



వాయిస్ టుడే న్యూస్, మర్చి 09 మేడిపల్లి : బోడుప్పల్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసారం మహేశ్వర్ మండి పడ్డారు. సోమవారం ఆయన బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు , 9వ డివిజన్ పరిధిలోని ఈస్ట్ లక్ష్మీ నగర్, సిపి ఆర్ఐ రోడ్, ఐఐసిటి కాలనీల లో జరుగుతున్న అక్రమ నిర్మాణాల నిబంధనల ఉల్లంఘనలపై లిఖిత పూర్వక ఫిర్యాదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోడుప్పల్ 9వ డివిజన్ పరిధిలోని నివాస గృహాల కోసం అనుమతులు పొంది,నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున వాణిజ్య భవనాన్ని అలాగే బహుళ అంత స్థులు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి రావాల్సిన ఫీజులు చెల్లించకుండా భారీగా ఆదాయాని కి గండి కొడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణం గానే అక్రమ కట్టడాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయ ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సౌకర్యాలకు విఘాతం కలిగి స్తున్న ఈ అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం కఠినమైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని యాసరం మహేశ్వర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ విషయం పై గతంలో నే కమిషనర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ అధి కారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

# క్వెస్ట్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్టులో గ్లోబల్ మైండ్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

హనుమకొండ, మార్చి 9: హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన క్వెస్ట్ టాలెంట్ టెస్ట్‌లో గ్లోబల్ మైండ్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగురవేశారు. సోమవారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి విశిష్ట అతిథులు, అతిధులు మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ రాపోలు ఆనంద భాస్కర్, ట్రైనర్, గిన్నిస్ రికార్డ్ హోల్డర్ జయసింహ, సీనియర్ లయన్ లీడర్, రిటైర్డ్ బ్యాంకర్, కమ్యూనిటీ వెల్ఫేర్ అడ్వకేట్ ఖండాల గోవింద్ రాజ్, ఆస్ట్రాలజర్ దైవజ్ఞ శర్మ, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తేజావత్ రామదాస్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్-ములుగు వేణుగోపాల్ రెడ్డి, కిన్నెర సంగీత విద్వాంసుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మొగులయ్య పాల్గొన్నారు. గోపాల్ మైండ్ స్కూల్ వట్నాల చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతిభాపాటవంతో మెరుగైన మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఇందులో..

1) ఖుషి కుమారి(సెకండ్ క్లాస్) 'సైన్స్ సుప్రీం స్కాలర్" అవార్డు అనుకున్నారు.

2) బి రోమిత్ గ్రాండ్ ఛాంపియన్(ఇంగ్లీష్), 3) ఎస్ ధీరజ్ ఛాంపియన్(మ్యాస్),

4) సిహెచ్ శ్రీరామ్ ఛాంపియన్(సైన్స్) 5) ఏ రిషిక ఛాంపియన్(ఇంగ్లీష్)

6) బి అన్విత్ ఛాంపియన్(ఇంగ్లీష్) 7) జి గంగోత్రి ఛాంపియన్(ఇంగ్లీష్) అవార్డ్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ స్కూల్ మైండ్స్ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇటువంటి టాలెంట్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇదే




ఉత్సాహంతో చదువులో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారంతో ఈ విజయాన్ని సాధించగలిగామని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని పోటీ పరీక్షల్లో కూడా విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయపాల్ కాలనీ-హనుమకొండ గ్లోబల్ మైండ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆసియా ఫరూకి, అకడమిక్ డైరెక్టర్ విజయ సారథి, డీన్ పొడిశెట్టి కళ్యాణ్ రామ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు.. ప్రభుత్వం కొత్త డ్రామాకు శ్రీకారం

**కాంగ్రెస్ ప్రభుత్వం 06 గ్యారంటీలు.. తక్షణమే అమలు చేయాలి**

**రైతుల ఎదుర్కొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలి**

**ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి డిమాండ్**

హైదరాబాద్, మార్చి 09: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రభుత్వం కొత్త డ్రామాకు శ్రీకారం చుట్టినట్టేనని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బి) రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి విమర్శించారు. హైదరాబాద్, బషీర్ బాగ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎంతో ఘనంగా ప్రకటించిన ఈ 99 రోజుల ప్రణాళికలో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఏ విధమైన ప్రయోజనం కలుగుతుందో ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించాలని కోరారు. 99 రోజుల వ్యవధిని ప్రభుత్వం ఏ ప్రాతిపదికన నిర్ణయించిందో ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయించిందో కూడా వివరాలు వెల్లడించాలని అన్నారు.కేవలం ప్రకటనలు చేసి ప్రజలను ఆకట్టుకోవడం కాకుండా, ఆచరణలో అమలు అయ్యే విధంగా స్పష్టమైన ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో రైతులు, కూలీలు, యువత, మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. రైతులు పంటలకు నీళ్లు లేక ఇబ్బందులు పడుతుండగా, యువతకు ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రజల అసలు సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం కార్యక్రమాలు ప్రకటించడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావని, ప్రజలకు ఉపయోగపడే విధంగా సమగ్ర ప్రణాళికలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకటించిన



ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజా పాలన నిర్వహించాలని అన్నారు. తెలంగాణలో నీళ్లు లేక రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కనీసం ప్రాజెక్టు నుండి ఏ విధంగా నీళ్లు తీసుకువచ్చి రైతుల ఇబ్బందులు తొలగించాలని సోయి లేదు అని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసి కొత్త సంక్షేమ పథకాలు ప్రకటించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ప్రజా పాలన అనే పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ప్రజల సంక్షేమం కోసం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని అంబటి జోజి రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి కార్యక్రమం పారదర్శకంగా అమలు చేయాలని, ప్రజలకు నిజమైన ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై జిల్లాల వారిగా అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.వి. ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు బి. రాములు యాదవ్. అందే బీరయ్య, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తే మూల్యం తప్పదు

**ప్రజా సంక్షేమమే లక్ష్యమైతే అన్నదాతల పై అలక్ష్యమేందుకు.**

**అసెంబ్లీ ప్రారంభం అయ్యే 16 లోగా రైతు భరోసా నిధులు విడుదల చేయకుంటే 16 న అసెంబ్లీ ముట్టడి...**

**న భూతో న భవిష్యత్ తరహాలో**

**ఏప్రిల్ 28నకరీంనగర్ లో లక్షమంది తో రైతుల మహాగర్జన సమరభేరి**

**రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు వెల్లడి**




అన్న దాతలను ఆదుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ,అన్నదాతలను నిర్లక్ష్యం చేస్తే మూల్యం చెల్లించక తప్పదని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు అన్నారు. కేంద్ర రాష్ట్ర రైతు ప్రభుత్వాలు రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప వారిని ఆదుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని ధ్వజమెత్తారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెబుతున్న పాలకులు దేశానికి అన్నం పెట్టే రైతన్నకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అలక్ష్యం చేయడమేందుకని రామారావు ప్రశ్నించారు. ముఖ్యంగారైతులకు ,కౌలు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధుల విడుదల లో ఎందుకు జాప్యం చేస్తోంది అని నిలదీశారు. రైతు భరోసా నిధుల కోసం సమీకరించిన 9 వేల కోట్ల రూపాయల లోంచి 4 వేల రూపాయలను కమిషన్ లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేశారని ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. పంట పెట్టుబడి సహాయం కోసం ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇప్పటికీ విడుదల చేయలేదని మరో 15 రోజుల్లో అట్టి పంటలు కోతకు వస్తున్నాయని ఇంకెప్పుడు నిధులు విడుదల చేస్తారని రామారావు ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభమయ్యే 16 వ తేదీలోగా రైతు భరోసా నిధులు విడుదల చేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీనీ ముట్టడిస్తామని పోలాడి రామారావు హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని , ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల డిమాండ్లు పరిష్కరించాలని, వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఏప్రిల్ 28న ఓసి ఐకాస, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ లో లక్ష మందితో రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సమర భేరి సభ నిర్వహించనున్నట్లు పోలాడి ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రైతు మహాగర్జనకు సంబంధించి ఐకాస రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్య నేతల తో సన్నాహక సమావేశం, పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశ వివరాలను రామారావు మీడియా కు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ రైతుల పంటల పై ప్రస్తుతం అమలు జరుగుతున్న గిట్టు బాటు ధరలు అన్న దాతలకు ఏ మాత్రం ఆమోదయోగ్యంగా లేనే లేవని రైతులు పండించిన పంటలకు రైతులే గిట్టు బాటు ధరలను నిర్ణయించుకునే అవకాశం కల్పించే విధంగా జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత పెరుగుతోందని, ఖర్చులు బాగా పెరిగి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతుల వ్యవసాయరంగానికి చేయూత నిచేందుకు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడం తో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపేతం చెయ్యాలంటే జాతీయ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ రంగాన్ని తక్షణమే అనుసంధానం చేయాలన్నారు. రైతు భీమా వయోపరిమితిని 70ఏళ్లకు పెంచాలని, 50ఏళ్లు నిండిన రైతులకు నెలకు కనీసం 6వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రైతుల అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు 20లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, వివిధ ఓసి కార్పొరేషన్ల నామ మాత్రంగానే ప్రకటించిన పాలకులు నిధులు,పాలకమండల్లను నేటికీ ఏర్పాటు చేయలేదని తక్షణమే ఆయా కార్పొరేషన్ లకు నిధులు విడుదల చేసి పాలకమండల్లులను ఏర్పాటు చేయాలని, ఆర్థికంగా వెనుకబడిన అగ్రకుల పేదల సంక్షేమం కోసం జాతీయ స్థాయి ఓసి కమిషన్ ఏర్పాటు చేయాలనే తదితర డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 28న కరీంనగర్ లో నిర్వహించే రైతు మహాగర్జన సమరభేరి సభ ద్వారా ప్రభుత్వాల దృష్టికి తీసుకు వస్తామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. పార్టీల కతీతంగా అందరినీ సభకు ఆహ్వానిస్తామని అన్ని జిల్లాలనుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతులు భారే సంఖ్యలో తరలి వచ్చేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్డిసంఘం అధ్యక్షుడు భద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి, రైతుమిత్ర ప్రజాసంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బట్టం గారి మాధవ రెడ్డి ఆర్య వైశ్య సంఘాల జేఏసీ చైర్మన్ అయిత నాగరాజు,వెలమ సంఘం జేఏసీ కన్వీనర్ జనగామ కరుణాకర్ రావు, నాయకులు కొట్టేపు మధుసూదన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కుమార స్వామి, నర్సయ్య,వివిధ జిల్లాల ఐకాస, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



హైదరాబాద్ ;మార్చి 09 : సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కిమ్స్ సన్షైన్ హాస్పిటల్స్ సహకారంతో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కాచిగూడలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు దడువై రాఘవేందర్, దడుపై రాధా క్రిష్ణ, సీనియర్ మెంబర్, డోనర్స్ ఆకుల పాండురంగారావు, మంద సూర్యప్రకాష్ లు కోరారు. సోమవారం కాచిగూడలో వారు మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన కార్డియాక్ వైద్య శిభిరం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేక వైద్య శిభిరంతో పాటు ప్రతి మూడు నెలలకు ఒక మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా కార్డియాక్, ఆర్థో, కంటి, డెంటల్, జనరల్ మెడిసిన్‌కు సంబంధించిన ప్రత్యేక వైద్యనిపుణులు పాల్గొని ప్రజలకు సేవలందించనున్నారని తెలిపారు. వైద్య శిభిరాల ఏర్పాటుకు మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం దేశాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్. అంజనారెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హెచ్ ఓ డి కార్డియాలజీ డాక్టర్ శ్రీధర్ కస్తూరి మరియు అసిస్టెంట్ వాయిస్ ప్రెసిడెంట్ తేజవాత్ లు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రామిక మహిళా దినోత్సవం

హనుమకొండ, మార్చి 9: ఎస్ జి పి ఎ టి-హనుమకొండ కార్యాలయం లో సోమవారం మహిళా పెన్షనర్స్ ఫోరమ్ చైర్మన్ జ్యోతి రమణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతి రమణి మాట్లాడుతూ.. మహిళల హక్కులన్నీ మానవహక్కులని, మనప్రభుత్వాలనిర్ణయాలు అన్నీ మహిళలపై హింసను పెంచు విధంగా ఉంటున్నాయని వాటికి వ్యతిరేకం గా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కో-కన్వీనర్ సుమ మాట్లాడుతూ.. నాటి మహిళలు పోరాటాల వల్లనే మనం ఈనాడు స్వేచ్ఛగా బ్రతుకు తున్నామని, నేటికీ సమాజం లో మహిళలపై జరుగుతున్న హింస లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు మనమంతా భాగస్వాములము కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారి గౌరవ అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ.. క్లారిజటికిన్ రోజా లగ్జం బర్గ్ తో పాటు అనేక మంది శ్రామిక మహిళలు 8 గంటల పని దినాలకై వారి హక్కుల కొరకు చేసిన పోరాటాలకు గుర్తు గా మార్చి 8 న నిర్వహిస్తున్నము అనేక పోరాటాల ద్వారా సాధించు కున్న పని గంటలను నేటి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారి దేశాలు కోళ్లగొడుతూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయి. మన కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ చట్టాల ద్వారా కార్మిక హక్కులు కోళ్లగొట్టా ప్రయత్నిస్తున్నాయన్నారు. అనేక మంది మహిళలు త్యాగల ఫలితం గా మహిళలు సాధించుకొన్న హక్కులను రక్షించు కోవడం తో పాటు, నేటికీ మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు, అసమానతలకు,అత్యాచారాలకు వ్యతిరేకం గా జరిగే ఉద్యమలలో భాగస్వాములం కావాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమం లో కో కన్వీనర్ లైన రాజా కొమురమ్మ విజయలక్ష్మి, సరస్వతి, టి రమాదేవి, అనేక మంది రిటైర్డ్ మహిళా పెన్షనర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జర్నలిస్ట్ సూర్యనారాయణ జన్మదిన వేడుకలు



ఇల్లందు , మార్చ్ 9 ( వాయిస్‌టుడే) : నాలుగు దశాబ్దాల క్రితం పత్రికారంగంలో అడుగుపెట్టి, వివిధ పత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ అంకితభావానికి మారుపేరని విజ్ఞాన్ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ పేర్కొన్నారు. సోమవారం ఆయన జన్మదిన వేడుకలు తమ విద్యాలయం లో నిర్వహించిన సందర్భంగా జరిగిన సన్మానసభ కు అధ్యక్షత వహిస్తూ ఎంతో పేద కుటుంబంలో జన్మించిన సూర్యనారాయణ బాగా కష్టపడి చదివి అత్యున్నత ప్రతిభ తో ఉన్నత విద్యనభ్యసించారని తెలిపారు. పాత్రికేయవృత్తి లో ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ సమర్ధవంతంగా పనిచేసి ఎన్నో సంవత్సరాలపాటు సమాజానికి సేవ చేసి ప్రజల ఆదరణ పొందారని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందని ఆ రోజుల్లో పాత్రికేయ వృత్తిని చేపట్టి విశేషంగా కృషి చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి ఎన్నో వార్తలు, వ్యాసాలు రాసిన సూర్యనారాయణ అభినందనీయుడని అన్నారు. విలువ లతో కూడిన పాత్రికేయం, నిరంతరపఠనం, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా పనిచేయటం, ఆంగ్ల భాషలో విశేష ప్రతిభ, నిరాడంబర జీవితం ఆయనను ఉన్నత వ్యక్తిత్వ సంపన్నుడిగా, అజాతశత్రువుగా , ఆదర్శప్రాయునిగా తీర్చిదిద్దాయని పేర్కొంటూ అలాం టి వ్యక్తి తన మిత్రుడైనందున గర్వంగా ఉందని , ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని, సమాజానికి ఇంకనూ సేవలు అందించాలని ఆశిస్తూ ఘనంగా సన్మానించారు. తనకు జరిగిన సన్మానానికి సమాధానం ఇస్తూ ఇది పాత్రికేయ వృత్తికి దక్కిన గౌరవంగా భావిస్తానని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన విజ్ఞాన్ విద్యాసంస్థ యాజమాన్యానికి ధన్యవాదములు తెల్పుతూ కాలం ఒక జీవనదీ ప్రవాహం లాంటిదని, దాని విలువను గుర్తించి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు . అనంతరం ఆయన తన జన్మదిన సందర్భంగా పిల్లలకు నోట్ బుక్స్, కలములు పంపిణీ చేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదు..జర్నలిస్టుల పక్షాన పోరాడుతుంది:-రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**త్వరలో భారీగా రాష్ట్ర మహాసభలు.. రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్( టీడబ్ల్యూజేఎఫ్) పట్ల కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులను అయోమయానికి గురి చేయడానికే కొందరు ఈ సంఘం తమదే అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి తప్పుడు ప్రచారాలను జర్నలిస్టులు నమ్మవద్దని కోరారు. సోమవారం హైదరాబాద్ లో నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ గోలి విజయకుమార్, పలువురు జర్నలిస్టులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరారు. వీరికి మామిడి సోమయ్య సంఘం సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఫెడరేషన్ ఏ ఒక్క రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క మీడియా సంస్థకు గానీ అనుబంధం కాదని స్పష్టం చేశారు. సంఘం వ్యవస్థాపక సభ్యులు అన్ని జిల్లాల్లో పర్యటించి సంఘం బలోపేతానికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు మాజీ నాయకులు సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అన్ని జిల్లాల మహాసభలు త్వరితగతిన పూర్తి చేసి త్వరలో రాష్ట్ర మహాసభ భారీ ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల ప్రధాన సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లుగా జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమానికి టీడబ్ల్యూజేఎఫ్ సిద్ధమవుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవికుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతంకు వన మహోత్సవ అవార్డు

### మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి జి.వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్టాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వారు అభివర్ణించారు.

# మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలి

### భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్





మండవ శ్రీశైలం.. యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- మహిళా దినోత్సవ వేడుకలు నవభారత్ యూత్ అసోసియేషన్ మై భారత్ సంయుక్తంగా స్థానిక ఎస్టి హాస్టల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలతో పాటు మహిళలు స్వయం శక్తితో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏసి డబ్ల్యూ వసంతకుమారి, జెండర్ కోఆర్డినేటర్ రమణ, బి డి కే డాక్టర్ నితీష , అడ్వకేట్ ఎర్రం లక్ష్మి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ , ఉమెన్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

# మహిళ లు అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు పురుషుల పాత్ర ఎంతో గణనీయమైనది

### భువనగిరి మున్సిపల్ చైర్మన్.. తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.. వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల వెంకటేశ్వర్లు

#### ఒక పురుషుడి ఎదుగుదలకు మహిళలు వెన్నెముక లాంటివారు.... భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్...వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల వెంకటేశ్వర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి):- మహిళ లు అన్ని రంగాలలో ముందుకు వెళ్లేందుకు పురుషుల పాత్ర ఎంతో గణనీయమైనదని, ఒక పురుషుడి ఎదుగుదలకు మహిళలు వెన్నెముక లాంటివారని, భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల లు అన్నారు. మహిళ అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం భువనగిరి పట్టణం సంతోష్ నగర్ లో కీర్తిశేషులు..చింతల వెంకటేశం ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లకు, అడ్వకేట్ లకు పూలమాలవేసి ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అమలు చేసిన రాజ్యాంగ రిజర్వేషన్ల ప్రకారం మహిళలు రాజకీయ, ఆర్థిక, విద్య, రంగాలలో ముందుకు పోతున్నారని,ఇది ఎంతో ఆనందదాయకమని ఆమె అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి దేశ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆమె అన్నారు. మహిళలు ఈరోజు అంతరిక్షంలోకి పయనిస్తున్నారంటే మహిళా శక్తి ఎంతో గొప్పదని ఆమె అభివర్ణించారు. ఏది ఏమైనా సరే తమ విజయాలకు వెనుక పురుషుల పాత్ర ఎంతో ఘనమైనదని ఆమె పేర్కొన్నారు. కీర్తిశేషులు చింతల వెంకటేశం ట్రస్ట్ చైర్మన్ చింతల విజయలక్ష్మి, మాట్లాడుతూ మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా భువనగిరి వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల ను, ఇతర కౌన్సిలర్లను, బార్ మహిళా సభ్యులను మరి కొంతమంది మహిళలను సన్మానించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అన్ని రంగాలలో మహిళలు ముందంజలో ఉండి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ చందుపట్ల రజిని, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రేణుక, అడ్వకేట్లు కలకుంట్ల జయ, సాయి రాజేష్, హరిప్రియ, విజయ భాస్కర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చింతల విజయలక్ష్మి బాల్యమిత్రులు రేణుక,లలిత,అరుంధతి, అరుణ,శ్యామ్ గట్టాని, నాయిని సత్యనారాయణ, సిరికొండ శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, మంచాల నాగరాజు,మండవ శ్రీశైలం లు సంయుక్తంగా కలిసి కార్యక్రమ నిర్వాహకురాలు విజయలక్ష్మికి పూలమాలవేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశం ట్రస్ట్ అసోసియేషన్ వైస్ చైర్మన్ చింతల సాయి కృష్ణ,డైరెక్టర్ పొద్దుటూరు రజిత,చింతల విజయలక్ష్మి వెంకటేశం అభిమానులు, బంధువులు, బార్ అసోసియేషన్ మహిళా సభ్యురాల్లు తదితరులు పాల్గొన్నారు.



## విలాసాగర్ గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి మార్చి 9 : విలాసాగర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీ ఏనుగుల కనకయ్య మరియు గ్రామ ఉపసర్పంచ్ పొత్తూరి శైలజరాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మహిళ వార్డు సభ్యులను ,మహిళా సంఘ సభ్యురాల ను శాలువాలతో ఘనంగా సన్మానించి కేక్ కట్ కేక్ కట్ చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కళ్లేపల్లి సతీష్,ఏనుగుల అనిల్ కుమార్, తమ్మడి నవీన్,ఏనుగుల కొమురయ్య,బొప్పెన అనిల్ కుమార్,వివో సంఘం అధ్యక్షురాలు పొన్నం రమ్య,దుమాల అనీల, ఆశా కార్యకర్తలు ముదిగంటి సుజాత,ఆకుల లలిత,వార్డు సభ్యులు జోగు శంకర్,పైండ్ల అనిల్,దయ్యాల రేణుక మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,మహిళల సాధికారతకు కట్టుబడి,వారి సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.లి

## నియోజకవర్గ నాలాల పరిశుభ్రత.. ఎమ్మెల్యే తీసుకున్నారు బాధ్యత..



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అమీర్ పేట్ మరియు అంబేద్కర్ నగర్.. బిఎస్ఎన్ఎల్ కార్యాలయం మరియు కృష్ణానగర్, వెంకటగిరి, మరియు రహమత్ నగర్ చాపల మార్కెట్ నాలాల పారిశుధ్యం, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ అధికారులతో కలిసి విస్తృతంగాపర్యటించారు ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక ఆలా తోపాటు లిజీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నియోజకవర్గప్రాంతాలలో ఉన్న నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్లు, అలాగే మాన్‌హోల్‌ల పరిస్థితిని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ప్రత్యక్షంగా పరిశీలించారు..ఈ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాలాల శుభ్రపరిచే పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సూచించారు..మాన్‌హోల్‌ల మరమ్మతులు, డ్రైనేజ్ లైన్ల క్లీనింగ్ పనులను వేగవంతం చేసి సమస్యలనుత్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు..ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు సిఎన్ రెడ్డి వనం సంగీత శ్రీనివాస్ యాదవ్.. భవాని శంకర్ నాయకులు, జీహెచ్ఎంసీఅధికారులు. తదితరులు..పాల్గొన్నారు..



## పాశా మైలారంలో వార్డు కార్యాలయంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాశా మైలారంలో మున్సిపల్ చైర్మన్ సుమలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలోనే కాదు, ప్రజా పరిపాలనలోనూ మహిళల పాత్ర విస్తృతమవుతోందని తెలిపారు. విద్య, ఉపాధిపరిపాలన, సేవా రంగాల్లో మహిళలు సాధిస్తున్న విజయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని వెల్లడించారు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మోటే కృష్ణ,కౌన్సిలర్లు గ్రామ ప్రజలు వివిధ రంగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి మరియు భారతినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే.సి.ఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సింధు ఆదర్శ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో మాజీ మంత్రివర్యులు హరీశ్ రావు సూచనల మేరకు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సమిష్టి కృషితో గెలవడం జరిగింది అని తెలియజేశారు. ఈ విజయంపై కే.సి.ఆర్ ఆదర్శ్ రెడ్డి ని అభినందించారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పరిస్థితులు, పార్టీ బలోపేతం మరియు భవిష్యత్ కార్యక్రమాలపై ఆయనతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



## జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

# కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

### తెలంగాణా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా లోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి కలిసి వినతిపత్రం అందజేసిన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా లు ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కు జిల్లాలోని పలు సమస్యలైన ఇండ్ల స్థలాల సమస్యలను, ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. వారితోపాటు టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు గట్టి కొప్పుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మల్లికార్జుని కళ్యాణం లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పట్టణం లోని స్థానిక తారక రామ నగర్ లో శ్రీ మల్లన్న కళ్యాణం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు స్వామి వారి ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజల పై ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, వార్డ్ కౌన్సిలర్ తుమ్మటి పాండు, బర్రె సంగవీ కర్ణాకర్ కుక్కదూగు సోమయ్య వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.